Andhra Jyothy 01/02/17.



## అర్బన్ బైట్స్ పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పురపాలక సంఘాలలో వివిధ అంశాల్లో అవలంభిస్తున్న మెరుగైన పద్ధతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో కూడిన పుస్తకం 'అర్బన్ బైట్స్'ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) ఆవిష్కరించారు. మునిసిపల్ శాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, సంచాలకులు టి.కె.శ్రీదేవి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి పక్షం రోజులకోసారి ఈ పుస్తకం ప్రచురించనున్నారు. తద్వారా ఆయా మునిసిపాలిటీల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు, ఇతర మునిసిపాలిటీల వారికి, శాఖల వారికి తెలియనున్నాయి. ఈ పుస్తకం వల్ల మునిసిపాలిటీల మధ్య అభివృద్ధి విషయంలో ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం నెలకొనున్నదన్ని మంత్రి కేటీఆర్‌తో పాటు అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.